సుధాకర్‌ను సన్మానిస్తున్న ఎస్సై సృజన్‌కుమార్

దేశ రక్షణలో సైనికుల త్యాగాలు మరువలేనివి

దేవరుప్పుల, జనవరి 15: దేశ రక్షణలో సైనికుల సేవలతోపాటు త్యాగాలు మరువలేనివని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్లోలత కాశ్మీర్‌లోయ సరిహద్దుల్లో 20 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న సీఆర్‌పీఎఫ్ జవాను నీరటి సుధాకర్‌ను మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఎస్సైతో పాటు స్థానికులు సత్కరించారు. సృజన్‌కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలకు అన్నం పెడుతున్నది రైతులైతే మరోవైపు మనకు రక్షణ ఇస్తున్నదని సైనికులు అన్నారు. రీల్ హీరోలను కాకుండా రియల్ హీరోలైన జవాన్, కిసాన్లను సన్మానించడం మన కనీస బాధ్యతన్నారు. యువత దేశ రక్షణ కోసం సైన్యంలో చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాసారపు ధర్మారెడ్డి, ఉప్పల ఉప్పలయ్య, పులిగిల్ల వెంకన్న, రెడ్డిరాజుల రమేశ్, తోటకూరి వెంకన్న, నాతి పూర్ణచందర్, నీలారపు మహేశ్, లొడంగి అశోక్, ఆకుల సోమనర్సయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, జనవరి 15 : మండలంలోని కొడవటూరుకు చెందిన బందారపు చిరంజీవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి మృతుడి కుటుంబాన్నిపరామర్శించారు. తనవంతుగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మినలాపురం కనుకయ్య, నాయకులు కుందారం కనుకాచారి, మల్లం రాజమల్లయ్య, చెట్టె అయిలయ్య, పుప్పాల గణేశ్, వైలి సుమన్, పాకాల నాగరాజు, బండ పురుషోత్తం, బందరాపు రమేశ్, లేకులపల్లి బాబు, బండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి పొదుపు రేపటి అభివృద్ధికి మలుపు

రఘునాథపల్లి, జనవరి 15: నేటి పొదుపు భవిష్యత్ అవసరాలకు మలుపు వంటిదని శ్రీ శివాజీ ఆరె క్షత్రియ సహకార పొదుపు సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గాజులపాటి మైసారావు, మోర్తాల మహేందర్ అన్నారు. బుధవారం మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఆరె క్షత్రియ సహకార పొదుపు సంఘం 24వ వార్షికోత్సవం నిర్వహించారు. సంఘంలోని 32 మంది సభ్యులు రూ.2 లక్షల రుణంతో పాటు రూ.50 వేల పంట రుణం పొందుతున్నారని తెలిపారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు ఇంగోళ్ల మల్లేశ్, మోర్తాల ప్రభాకర్, కుర్తాల రాజు, గాజులపాటి లక్ష్మయ్య, తానాజీ, గుజుల మైసారావు, హేమేందర్, యాదగిరి, ఉప్పమ్మ, శ్రీను, నరేశ్, సంపత్, కిషన్‌రావు పాల్గొన్నారు.

సిద్దెంకిలో ఎన్నికైన యాదవ సంఘం గ్రామ కార్యవర్గం

యాదవ సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

జనగామ రూరల్, జనవరి15 : మండలంలోని సిద్దెంకిలో యాదవ సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కుల పెద్దగా గాజుల మహిపాల్ యాదవ్, గ్రామ అధ్యక్షుడిగా రాశిలింగం యాదవ్, కార్యదర్శిగా గాజుల మల్లేశం యాదవ్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గాజుల మల్లయ్య, రాములు, చిన్న మల్లయ్య, రాజయ్య, దశరథ, కోడారి ఉప్పలయ్య, బాదం రాజయ్య, నర్సయ్యను కున్నకున్నారు. ఈ కార్యక్రమంలో గాజుల మల్లయ్య, గాజుల నరేశ్, నర్సయ్య, సిద్ధులు, మహిపాల్, రాజు, రాములు, రాశీ రమేశ్, సురేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆటోయూనియన్ అధ్యక్షుడిగా గంగరాజు

తాళ్లపల్లి గంగరాజు

చిల్పూరు, జనవరి 15 : మండంలోని చిన్నపెండ్యాల రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో బుధవారం వేంకటేశ్వర ఆటోయూనియన్ ఎన్నికలు నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి గంగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఇల్లందుల వినయ్, కార్యదర్శిగా తాళ్లపల్లి రాజు (నాని), కమిటీ సభ్యులుగా తాళ్లపల్లి ఎల్లయ్య, శాగ శ్రీనివాస్(బొంబాయి), తాళ్లపల్లి శామ్, ఇల్లందుల్ల సారయ్య, మాచర్ల యాదగిరి, తాళ్లపల్లి స్వరాజు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గంగరాజు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

చికిత్స పొందుతున్న యాకయ్య

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 15 : మండలంలోని చాగల్లుకు చెందిన గీత కార్మికుడు పులి యాకయ్య మంగళవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం బాధితుడిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. బాధితుడు యాకయ్యను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు రంగు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు వడ్లకొండ విజయ్, కార్యదర్శి రంగు ఎల్లయ్య, వడ్లకొండ నర్సయ్య, మాచర్ల భిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

దేవరుప్పుల, జనవరి 15: మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిసరాల్లో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. బస్టాండ్ నుంచి తీగల ఉదయ్ ద్విచక్రవాహనంపై వస్తూ మరోబైక్‌ను ఢీకొన్నాడు. దీంతో బైక్‌పై వెళ్తున్న పాశం మల్లేశ్, ధరావత్ చంద్రుకు తీవ్ర గాయాలయ్యాయి. తీగల ఉదయ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బచ్చన్నపేటలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

కట్కూర్‌లో విజేతలకు బహుమతులందిస్తున్న దాతలు

నర్సాపూర్‌లో జరిగిన ఎడ్లబండ్ల ర్యాలీలో స్థానికులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ముగ్గుల పోటీ విజేతకు బహుమతి అందిస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

ఇంటింటా రంగవల్లులు.. అలరించిన ఆటల పోటీలు

- పల్లెలు, పట్టణాల్లో సంక్రాంతి క్రీడలు
- విజేతలకు బహుమతుల ప్రదానం
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు

నర్మెట/బచ్చన్నపేట/జనగామరూరల్/రఘునాథపల్లి/తరిగొప్పుల, జనవరి 15 : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళ, బుధవారాల్లో పల్లెలు, పట్టణాల్లో వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నర్మెట మండల కేంద్రంలో ట్రాక్టర్లు, కార్లు, ఇతర వాహనాలతో అంజనేయ స్వామి, పోచ మ్మ, వెంకటేశ్వర స్వామి, సాయిబాబా ఆలయాలతోపాటు శివాలయం చుట్టూ భక్తులు ప్రదిక్షణలు చేశారు. కనుమ పండుగను ప్రజలు సంతోషాలతో గడిపారు. బచ్చన్నపేట మండలంలో సంక్రాం తి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. పిల్లల నుంచి పెద్దల వరకు పతంగులు ఎగురవేశారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై హమీద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జనగామ మండలంలో సంక్రాంతి ముగ్గు లు, ఆటల పోటీలు నిర్వహించారు. పలు గ్రామాల్లో గొల్లకురుమలు మల్లికార్జున స్వామికి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.

సంక్రాంతి క్రీడలు, ముగ్గుల పోటీలు

కట్కూర్‌లో సంక్రాంతి క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. 34 మంది దాతల సహకారంతో 72 మంది క్రీడాకారులకు హెల్మెట్లు అందించారు. కబడ్డీలో ప్రథమ బహుమతిని ఎనుగుల అరుణ్ టీమ్, ద్వితీయ ముశిని రాజుగౌడ్ టీమ్, వాలీబాల్‌లో ప్రథమ బహుమతి మానుపాటి శ్రీహరి, ద్వితీయ బహుమతిని ప్రశాంత్ టీమ్ గెలుపొందాయి. ఆర్గనైజర్లుగా ముశిని రాజుగౌడ్, ముశిని శ్రీశైలంగౌడ్, గాగిల్లాపురం కరుణాకర్, కోనేటి స్వామి, గొడుగు బాలరాజు, ముశిని వేణుగోపాల్, గంగిశెట్టి శ్రీనివాస్, మానుపాటి శ్రీహరి, పిట్టల శ్రీనివాస్, రెడ్డెం విధేయ్, పొట్టి షాదుల్లా పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సంక్రాంతి క్రీడలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతులను ప్రదానం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో లయన్స్‌క్లబ్, స్పందన సొసైటీ నేతృత్వంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు, స్పందన సొసైటీ బాధ్యులు ముగ్దంపురం కిశోర్ బహుమతులను అందించారు.

నర్సాపూర్‌లో ఎడ్లబండ్లతో ర్యాలీ

తరిగొప్పుల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్‌లో డప్పుచప్పుళ్లతో స్థానికులు ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించి ఆలయాల్లో పూజలు చేశారు. పాడిపంటలతో పాటు పశు సంపద బాగుండాలని మొక్కులు చెల్లించారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

పెంబర్తిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

జఫర్‌గఢ్‌లో క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎస్సై రామ్‌చరణ్

క్రీడలతో పెరగనున్న స్నేహభావం : ఎస్సై

జఫర్‌గఢ్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఎస్సై రామ్ చరణ్ అన్నారు. మండల కేంద్రంలో బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో ఆయన మాట్లాడారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. ఓటమి రేపటి విజయానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాత బజ్జూరి మణికంఠ, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐనవోలు జాతరకు తరలివెళ్లిన భక్తులు

జఫర్‌గఢ్ మండలంలోని భక్తులు హనుమకొండ జిల్లా ఐనవోలులోని మల్లికార్జునస్వామి వారి జాతరకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పలు గ్రామాల నుంచి శివసత్తుల వేషధారణతో కొందరు, డప్పుచప్పుళ్లతో మరికొందరు జానపద గీతాలు ఆలపిస్తూ వెళ్లారు.

రఘునాథపల్లిలో విజేతగా నిలిచిన వాలీబాల్ జట్టు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో విజేతకు బహుమతి అందిస్తున్న కిశోర్

ఆలేటి ఎల్లవ్వ జాతరలో పోటెత్తిన భక్తజనం

- బోనాలతో అమ్మవారికి మొక్కులు
- పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఆలేటి ఎల్లవ్వ ఆలయానికి బోనాలతో వస్తున్న భక్తులు

అమ్మవారికి పూజలు చేస్తున్న ఎర్రబెల్లి, యశస్వినీరెడ్డి

పాలకుర్తి, జనవరి 15: గజ్జెల లాగులు.. శివసత్తుల పూనకాలు.. డప్పుచప్పుళ్లతో బోనాలతో మహిళలు.. గొల్లకురుమల జానపద పాటతో ఆలేటి ఎల్లవ్వ జాతర భక్తులతో కిక్కిరిసిపోయింది. మండలంలోని బమ్మెర గ్రామ శివారు ఎల్లమ్మ గడ్డ తండా వద్ద సంక్రాంతి పండుగ మరుసటి రోజు ఏటా నిర్వహించే అమ్మవారి జాతర బుధవారం వైభవంగా జరిగింది. పోయింది. మండల నలుమూలల నుంచేగాక సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఎల్లవ్వ తల్లికి భక్తులు పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బమ్మెర, రాఘవపురం, గూడూరు, పాలకుర్తి, అయ్యంగారిపల్లి, ఈరవెన్ను, కోతులబాధ గ్రామాలకు చెందిన మహిళలు బోనాలతో కాలినడకన తరలివచ్చి పూజలు చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకుని మొక్కు లు చెల్లించారు. మరోవైపు ఆలయం ఎదుట ఉన్న మహిమగల తాటిచెట్టుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తాటి చెట్టు వద్ద పసుపు, కుంకుమతో మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు దూలం పవన్‌కుమార్, యు సృజన్‌కుమార్, చింతరాజుతో పాటు 50 మంది పోలీసులు బందోబస్తు చేపట్టారు. డాక్టరు ఎన్ సిద్ధార్థరెడ్డి,ఏఎన్‌ఎం రంగినేని స్వరూప ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరం నిర్వహించారు.

ప్రజలు సుఖశాంతులతో ఉండాలి : ఎర్రబెల్లి

ప్రజలు సుఖశాంతులతో పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గత సీఎం కేసీఆర్ పాలనలోనే పండుగలకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ఆలేటి ఎల్లవ్వ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు హనుమండ్ల తిరుపతిరెడ్డి, లావుడ్యా మంజుల,. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, వైఎస్ ఎంపీపీ దార శారద, మాచర్ల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంజర మల్లన్న జాతర

దేవరుప్పుల: బంజన మల్లన్న జాతర సోమవారం, మంగళవారాల్లో ఘనంగా జరిగింది. మండలంలోని పెదమడూరుకు చెందిన జోగు వంశస్తులు మల్లన్నను తమ కుల దైవంగా భావించి ఆలయాన్ని నిర్మించారు. దీంతో నాటి నుంచి ప్రతి యేటా జాతర కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మహిళలు బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. స్వామివారిని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, స్థానిక ఎస్సై సృజన్‌కుమార్ దర్శించుకుని బందోబస్తును పర్యవేక్షించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

విజేతలకు బహుమతులందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

దేవరుప్పుల, జనవరి 15: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలని, ఇందుకు అందరూ సహకరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. కనుమ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సీ– రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. యశస్వినీరెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలను ప్రోత్సహించేందుకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వివరించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతగా కామారెడ్డిగూడేనికి చెందిన చింత సరిత, ద్వితీయ, తృతీయ బహుమతులు దేవరుప్పులకు చెందిన కలకుంట్ల యామిని, బిట్ల శ్వేత నిలిచారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల ఆండాళు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, నాయకులు ఉప్పల సురేశ్‌బాబు, కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, ఓడపల్లి రవీందర్, రెడ్డిరాజుల రమేశ్, బోనగిరి యాకస్వామి, కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, జోగు ఉప్పలయ్య, నడిదె చల్మారెడ్డి, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, నాతి పూర్ణచందర్, నీలారపు మహేశ్, పల్లపు రవి, లొడంగి అశోక్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు పల్లెల్లో పెరుగుతున్న ఆదరణ

పాలకుర్తి, జనవరి 15: కబడ్డీ పోటీలకు పల్లెల్లో ఆదరణ పెరుగుతోందని, ఈ నేపథ్యంలో గ్రామీణ క్రీడలకు పూర్వవైభవం తీసుకురావాలని గిరిజన నాయకుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని నారబోయిగూడెం శివారు నల్లిగానికుంట తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మారాజు యూత్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత చదువుతోపాటు ఆటలతో శ్రద్ధ చూపాలన్నారు. వ్యసనాలకు లోను కాకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కునుసోత్ ప్రవీణ్‌నాయక్, ధరావత్ శంకర్, అనిల్ నాయక్, ప్రవీణ్ యాదవ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం

- అధికారులతో సమీక్షలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ, జనవరి 15 (నమస్తే తెలంగాణ) : ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, మొదటి విడుతలో నిరుపేదలకు ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జనగామ, స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల వారీగా ఆర్డీవోలు, ఎస్డీసీలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపవోలు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు పథకాల విధివిధానాలపై కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలును ఈ నెల 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆయన కోరారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించి 16 నుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ పూర్తి చేసి లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారు చేయాలని ఆదేశించారు. 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి డేటా ఎంట్రీ చేయాలని కోరారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్లను, కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.6 వేల చొప్పున రెండు విడతలుగా రూ.12 వేలు ఇస్తామన్నారు. భూ భారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వస్తుందన్నారు. ఇళ్లు, కాలనీలుగా మారిన రియల్ ఎస్టేట్, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములను గుర్తించి తొలగించాలని సూచించారు. ఈ నెల 16 నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈవో, ఆర్ఐ, సర్వేయర్ల బృందంగా ఏర్పడి సర్వే నంబర్ల వారీగా క్షేత్రస్థాయిలో సందర్శించి వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ.6 వేల చొప్పున రెండు విడతలుగా రూ.12 వేల నగదు సాయం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2023–24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులను దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి అందించాలన్నారు. ఒక రేషన్ కార్డు ఒక వ్యక్తికి ఒకే చోట ఉండాలని, గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, అర్బన్‌లో రూ.2 లక్షలుగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీవో నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలున్నవారు, అద్దె ఇళ్లలో నివాసమున్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జనగామ, ఘనపూర్(స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, యూనిట్ 1, 2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, కలెక్టరేట్ ఏవో మన్సూర్, డీఆర్డీఏ వసంత, డీపీవో స్వరూప, డీఏవో రామారావు నాయక్, డీసీఎస్‌వో సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం గ్రీవెన్స్..

సంక్షేమ పథకాల అమలులో భాగంగా రైతు భరోసాపై గ్రీవెన్స్ కోసం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపీడీవో, కొత్త రేషన్ కార్డుల కోసం తహసీల్దార్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం ఎంపీడీవోను లబ్ధిదారులు కలిసి తమ గ్రీవెన్స్ అందించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్‌లో గ్రీవెన్స్ సెల్ నంబర్ 9052308621కు ఫోన్ చేసి వివరాలు అందించవచ్చని ఆయన సూచించారు.

నేటి నుంచి గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక

స్టేషన్ ఘణపూర్/జఫర్‌గఢ్, జనవరి 15 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కోసం ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నట్లు స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్ ఎంపీడీవోలు విజయశ్రీ, సుమన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు వేర్వేరు ప్రకటనలు చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో ఈ నెల 16న రాఘవాపూర్, మీదికొండ, విశ్వనాధపురం, అక్కపల్లిగూడెం, పాముసూరు, కొత్తపల్లి, 17న చాగల్, స్టేషన్‌ఘన్‌పూర్, చంద్రుతండా, రంగరాయగూడెం, నమిలిగొండ, జిట్టగూడెం, 19న శివునిపల్లి, ఇప్పగూడెం, 20న సముద్రాలలో సర్వే నిర్వహించనునట్లు ఎంపీడీవో విజయశ్రీ తెలిపారు. జఫర్‌గఢ్ మండలంలో ఈ నెల 16న జఫర్‌గఢ్, ఉప్పుగల్లు, కూనూరు, 17న కోనాయిచలం, ముగ్ధంతండా, తీగారం, తమ్మడపల్లి(ఐ), రేగడితండా, 18న తిడుగు, తమ్మడపల్లి(జీ), తిమ్మంపేట, తిమ్మాపూర్, 19న ఓబులాపూర్, షాపల్లి, లక్ష్మీ నాయక్‌తండా, హిమ్మత్‌నగర్, 20న దుర్గా నాయక్‌తండా, రఘునాథపల్లి, సాగరం, ఏబీ తండాలో సర్వే చేయనున్నట్లు ఎంపీడీవో సుమన్ తెలిపారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుందని ఎంపీడీవో మల్లికార్జున్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తుదారుల ఇళ్లకు అధికారుల బృందం వెల్లనుందని తెలిపారు. అందువల్ల దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ నెల 21 నుంచి 24 వరకు అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు హన్సిక

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

జఫర్‌గఢ్, జనవరి 15 : జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని హన్సిక ఎంపికైంది. దీనికి సంబంధించిన వివరాలను ప్రిన్సిపాల్ శ్రీకాంత్ బుధవారం వెల్లడించారు. హన్సికను ఉపాధ్యాయులతో కలిసి ఆయన అభినందించారు. గత నెల డిసెంబర్ 24, 25, 26 తేదీల్లో నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ షూట్ బాల్ టోర్నమెంట్‌లో హన్సిక ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. హన్సిక ఈ నెల 16 నుంచి 21 వరకు ఒడిశా రాష్ట్రంలోని పూరిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతుందన్నారు. ఈ సందర్భంగా హన్సికను పీఈటీలు బీ రాజు, ఏ శ్రీనాథ్, ఉపాధ్యాయులు అభినందించారు.

చెన్నూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాలకుర్తి, జనవరి 15: మండలంలోని చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 1999–2000 సంవత్సరం పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకున్నారు. నాడు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించారు. పాఠశాలకు రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయులు సలేంద్ర సోమయ్య, గంట మనోహర్, తాళ్లపల్లి ఉప్పలయ్య, పూర్వ విద్యార్థులు నోముల శ్రీనివాస్, పుస్కూరి మధుకర్‌రావు, తాళ్లపల్లి రమేశ్, గుణిగంటి సోమన్న, నారగోని యాకయ్య, అనిల్‌కుమార్, రమేశ్, భాగ్యలక్ష్మీ, రేవతి, నాగలక్ష్మీ, కొమలత, ఉమారాణి, సునీత, కవిత పాల్గొన్నారు.

గుర్తు తెలియని జంతువు దాడిలో 17 గొర్రెలు మృతి

తరిగొప్పుల, జనవరి 15 : గుర్తు తెలియని జంతువు దాడిలో 17 జీవాలు మృత్యువాత పడ్డాయి. వివరాల్లోకి వెళ్తే.. తరిగొప్పులకు చెందిన చెన్నూరి రమేశ్‌కు 80 గొర్రెలున్నాయి. మంగళవారం రాత్రి ఎప్పటిలాగే వీటిని దొడ్లో తోలాడు. అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని జంతువు దాడి చేసింది. ఈ ఘటనలో 10 గొర్రెలు, ఏడు గొర్రె పిల్లలు మృతి చెందాయి. దీంతో రూ.లక్ష మేరకు ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రమేశ్ విజ్ఞప్తి చేశారు.

హైవే దాటుతుండగా కారు ఢీకొని వ్యక్తి మృతి

చిల్పూరు, జనవరి 15 : మండలంలోని నష్కల్ బస్టాప్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో కారు ఢీకొని ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్–హైదరాబాద్ హైవేపై బుధవారం సాయంత్రం నష్కల్‌కు చెందిన పోలోజు వెంకటేశ్‌చారి(45) రోడ్డు దాటుతుండగా హనుమకొండవైపు వెళ్తున్న కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వెంకటేశ్‌చారి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిల్పూరు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.